SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 244 ఎడిటర్ : విక్రం కుమార్ మంగళవారం 13 మే, 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5

## అశక్త సైన్యాధ్యక్షుడి అస్తిత్వ ఆరాటం!

- కశ్మీర్‌లో కల్లోలానికి పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ కుయుక్తులు

**మే 12, సమయం న్యూస్,** భారత్‌పాకిస్థాన్ తాజా ఉద్రిక్తతలకు పైకి కనిపిస్తున్న కారణాలు ఎలా ఉన్నా... మూలకారకుడు ఆ దేశ సైన్యాధ్యక్షుడు ఆసిం మునీర్! అనూహ్యంగా కాలం కలిసి వచ్చి... ఆ పీఠం ఎక్కిన మునీర్... తన అశక్తతను కప్పిపుచ్చుకోవటానికి అస్తిత్వపోరాటం చేస్తున్నారు!

తరువాయి 2లో







## పాక్ కాళ్లబేరానికొచ్చింది

- ఆ దేశం గుండెపైనే కొట్టాం
- ఉగ్ర సౌధాలనే కాదు.. వారి నైతిక స్థైర్యాన్నీ కూల్చేశాం
- భారత్ దాడులను తట్టుకోలేకే దిగొచ్చారు
- ఇప్పడిస్తున్నది విరామమే
- వారి వైఖరి చూశాక తదుపరి కార్యాచరణ
- ఉగ్రవాదం, ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమే చర్చలు
- సిందూరం తుడిచిన పరిణామమేంటో ముష్కరులకు తెలిసి వచ్చింది
- నవయుగ యుద్ధంలో పాక్‌ను మట్టి కరిపించాం
- స్వదేశీ ఆయుధ శక్తి చాటిచెప్పాం
- జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ

2లో

## త్వరలో భారత్ ఫ్యూచర్ సిటీని ఆవిష్కరిస్తాం

- ఐటీ సంస్థల కొత్త క్యాంపస్‌లన్నీ హైదరాబాద్‌లోనే
- రాష్ట్రానికి 16 నెలల్లో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు
- సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో



## భారత్-పాక్ అణుయుద్ధాన్ని మేమే ఆపాం: ట్రంప్

- మీతో బోలెడు వ్యాపారం చేస్తామని ఇద్దరికీ చెప్పాం
- కాల్పుల విరమణ శాశ్వతమని భావిస్తున్నా: ట్రంప్
- అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యల్ని తిప్పికొట్టిన భారత్

**మే 12, సమయం న్యూస్,** న్యూయార్క్/వాషింగ్టన్: భారత పాకిస్థాన్‌ల మధ్య అణు యుద్ధాన్ని తన యంత్రాంగం నిలువరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం చాటుకున్నారు. ముందుగా యుద్ధాన్ని ఆపితే అమెరికా బోలెడు వాణిజ్యం చేస్తుందని ఇరు దేశాలకూ చెప్పినట్టు ట్రంప్ తెలిపారు. ''భారత్‌పాకిస్థాన్‌ల మధ్య తక్షణ కాల్పుల విరమణకు నా యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించింది. ఇరుదేశాల మధ్య

తరువాయి 2లో





## పాకిస్థాన్ అణు స్థావరాలను భారత క్షిపణులు తాకాయా?

- కాళ్ల బేరం అందుకేనా!

మే 12, సమయం న్యూస్: భారత్: పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ ఎదురుదాడి చేస్తే దీటుగా బదులిస్తామన్న పాకిస్థాన్ ఒక్కసారిగా కాల్పుల విరమణ అనే కాళ్లబేరానికి ఎందుకు వచ్చింది? అప్పటిదాకా భారత్ పాక్ ఘర్షణను పెద్దగా పట్టించుకోని అమెరికా ఉన్నపళంగా ఎందుకు రంగంలోకి దిగింది? పాకిస్థాన్ అణు స్థావరాలను భారత క్షిపణులు తాకడమే ఇందుకు కారణమా అంటే.. అవుననే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. పాక్ అణుబూచికి ఎట్టిపరిస్థితుల్లోనూ భయపడే

తరువాయి 2లో

## బుద్ధవనంలో... ముద్దుగుమ్మలు...



- మిస్ వరల్డ్ 2025 పోటీల్లో భాగంగా రాష్ట్రంలో తొలి పర్యటన
- నాగార్జున సాగర్ చెంత ఫొటోషూట్.. బౌద్ధ భిక్షువులతో కలిసి ధ్యానం
- 'హలో వరల్డ్.. తెలంగాణ జరూర్ ఆనా' అంటూ నినాదం
- నేడు చార్మినార్ నుంచి లాడ్‌బజార్ వరకు హెరిటేజ్ వాక్

**మే 12, సమయం న్యూస్, నాగార్జునసాగర్:** ఆసియాలోనే అతిపెద్ద మహాస్తూపం.. ఘనమైన చారిత్రక నేపథ్యం ఉన్న బుద్ధవనాన్ని సందర్శించి సుందరీమణులు ఆధ్యాత్మిక అనుభూతి పొందారు. సాయం సంధ్యవేళ, విద్యుద్దీపాలతో అలంకరించిన

తరువాయి 2లో

## రాష్ట్రంలోని స్థానికేతర కోటా ఇక పూర్తిగా మనవాళ్లకే...



- తెలంగాణ అభ్యర్థులు పోటీ పడటానికి అవకాశం లేదు
- వృత్తి విద్య, ఇంజినీరింగ్, డిగ్రీ కోర్సులకు వర్తింపు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**మే 12, సమయం న్యూస్, అమరావతి:** వృత్తి విద్య, డిగ్రీ, ఇంజినీరింగ్ వంటి ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశాలకు ఇప్పటి వరకు అమలవుతున్న 15% స్థానికేతర (నాన్ లోకల్), జనరల్ కోటా సీట్లను ఇక నుంచి పూర్తిగా ఏపీ వారికే

తరువాయి 2లో

## సిందూర్ విజయవంతమైంది




- పాక్‌లో నష్టానికి బాధ్యత అక్కడి సైన్యానిదే
- దాడుల వీడియోలను ప్రదర్శించిన రక్షణశాఖ

**మే 12, సమయం న్యూస్, దిల్లీ:** ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని, పాక్ భూభాగంలో నష్టానికి బాధ్యత ఆ దేశ సైన్యానిదేనని రక్షణశాఖ వర్గాలు స్పష్టంచేశాయి. ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం విలేకరుల సమావేశంలో ఉన్నతాధికారులు మాట్లాడుతూ మరిన్ని వివరాలు వెల్లడించారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రు దుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదని చెప్పారు. మన సైనిక స్థావరాలు,

తరువాయి 2లో

# పాక్ కాళ్లబేరానికొచ్చింది...

దిల్లీ, భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. నవ యుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండెపైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, ముమ్మందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన సోమవారం రాత్రి 8 గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ మొదలయ్యాక జాతినుద్దేశించి ఆయన మాట్లాడటం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా భారత్ వైఖరిని స్పష్టంగా చాటిచెప్పారు. దాయాది దేశం మన పాఠశాలలు, సాధారణ ప్రజల ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటే.. వారి ముఖ్యమైన మౌలికవసతులు, ఉగ్రవాద స్థావరాలను విధ్వంసం చేసి మన సత్తాను చాటగలిగామని ప్రకటించారు. 21వ శతాబ్దపు సరికొత్త యుద్ధంలో భారత్ తన స్వదేశీ ఆయుధ శక్తిని ప్రపంచానికి చూపిందన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబసభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికిపైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టం చేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయానికైనా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు.

*** సైనిక శౌర్య పరాక్రమాలకు సెల్యూట్**

''అన్నింటికంటే ముందు మన సేనలు, నిఘా విభాగాలు, శాస్త్రవేత్తలకు ప్రతి భారతీయుడి తరపున సెల్యూట్ చేస్తున్నా. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం సాధించడానికి మన వీర సైనికులు విశేష శౌర్య పరాక్రమాలు ప్రదర్శించారు. నేను వారి వీరత్వం, సాహసం, పరాక్రమాన్ని ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులు, ఆడబిడ్డలకు అంకితం చేస్తున్నా. పహల్గాంలో ఉగ్రవాదుల ప్రవర్తన ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. సెలవుల్లో ఆనందంగా గడుపుతున్నవారిని మతం అడిగి మరీ పిల్లల ముందు పాశవికంగా చంపడం ఉగ్రవాద వికృత రూపానికి, క్రూరత్వానికి పరాకాష్ఠ. దేశ సామరస్యాన్ని దెబ్బతీయడానికి వారు ప్రయత్నించారు. ఇది నాకు వ్యక్తిగతంగా అత్యంత దుఃఖం కలిగించింది. ఈ దాడి తర్వాత దేశం మొత్తం ఒక్కటైంది. ఉగ్రవాదంపట్ల కఠినంగా వ్యవహరించాలని నినదించింది. ఉగ్రవాదాన్ని మట్టిలో కలిపేందుకు ఆ తర్వాతే మేం భారత సేనలకు సంపూర్ణ స్వేచ్ఛనిచ్చాం. మన సోదరీమణులు, బిడ్డల నుదుటి సిందూరం తుడిచేయడానికి ప్రయత్నించిన ప్రతి ఉగ్రవాది, ఉగ్రవాద సంస్థలకు దాని పర్యవసానం ఏమిటో తెలిసి వచ్చింది.

*** కోట్ల మంది మనోభావనల ప్రతిబింబం**

ఆపరేషన్ సిందూర్ కేవలం పేరు కాదు. కోట్ల మంది ప్రజల మనోభావనల ప్రతిబింబం. న్యాయం కోసం అఖండ ప్రతిజ్ఞ. భారతీయ సేన పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, శిక్షణ కేంద్రాలపై అత్యంత కచ్చితత్వంతో దాడిచేసింది. భారత్ ఇంతపెద్ద నిర్ణయం తీసుకుంటుందని ఉగ్రవాదులు కలలో కూడా ఊహించలేదు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారతీయ క్షిపణులు, డ్రోన్లు విరుచుకుపడ్డాయి. ఉగ్రవాద సౌధాలతోపాటు వారి నైతిక స్థైర్యాన్ని కూల్చేశాం. బహవల్‌పూర్, మురిద్కేలు ప్రపంచ ఉగ్రవాద విశ్వవిద్యాలయాలుగా మారాయి. ప్రపంచంలో ఎక్కడ ఏ పెద్ద ఉగ్రవాద దాడి జరిగినా అందులో వీటిపాత్ర ఉంటోంది. 9/11 సహా దేశంలో దశాబ్దాల కాలంగా జరుగుతూ వచ్చిన పెద్దపెద్ద ఉగ్రవాద దాడులన్నీ వీటితో ముడిపడి ఉన్నాయి. ఉగ్రవాదులు మన సోదరీమణుల సిందూరం తుడిచేస్తూ వచ్చారు. అందుకే ఆ ఉగ్రవాద ప్రధాన కార్యాలయాన్ని సైన్యం ధ్వంసం చేసింది. గత మూడు దశాబ్దాలుగా ఈ ఉగ్రవాదులు పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతూ భారత్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతూ వచ్చారు. ఒక్క దెబ్బతో వీరిని సైన్యం తుడిచిపెట్టింది.

*** బిత్తరపోయిన పాక్**

భారత్ కార్యాచరణను చూసి పాకిస్థాన్ పూర్తి నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయింది. ఒక రకంగా బిత్తరపోయింది. ఈ తత్తరపాటులో మరో దుస్సాహసానికి పాల్పడింది. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు పలకడానికి బదులుగా భారత్‌పైనే దాడిచేయడం మొదలుపెట్టింది. మన పాఠశాలలు, కళాశాలలు, గురుద్వారాలు, ఆలయాలు, సామాన్య ప్రజల ఇళ్లను, మన సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. కానీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులు ఎలా గడ్డిపోచల్లా గాల్లో కలిసిపోయాయో ప్రపంచం చూసింది. పాకిస్థాన్ చాలా గర్వంగా భావించే వైమానిక స్థావరాలను మన సైన్యం పూర్తిగా దెబ్బతీసింది. ఆ నష్టాన్ని ఊహించడం కష్టం. అందుకే బయటపడే మార్గం కోసం పాకిస్థాన్ వెదికింది. ప్రపంచం మొత్తం తిరిగి అందర్నీ ప్రాధేయపడింది. ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం పాకిస్థాన్ సైన్యం మన డీజీఎంవోని సంప్రదించింది. ఆలోపే మనం పాకిస్థాన్‌లోని మొత్తం మౌలిక వసతులను పూర్తిగా ధ్వంసం చేశాం. ఉగ్రవాద స్థావరాలను శిథిలాలుగా మార్చేశాం. అందుకే తమవైపు నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు, సైనిక దుస్సాహసాలు ఉండవని పాకిస్థాన్ చెప్పింది. భారత్ కూడా వాటిని పరిగణనలోకి తీసుకుని ఆలోచించింది. యుద్ధ మైదానంలో మనం ప్రతిసారీ పాకిస్థాన్‌ను మట్టి కరిపించాం. ఆపరేషన్ సిందూర్ రూపంలో ఎడారులు, పర్వతాల్లోనూ మన సామర్థ్యాలను ప్రదర్శించాం. ఈ ఆపరేషన్ ద్వారా 'భారత్‌లో తయారీ' ఆయుధాల ప్రామాణికత నిరూపితమైంది.

# త్వరలో భారత్ ఫ్యూచర్ సిటీని ఆవిష్కరిస్తాం



హైదరాబాద్, రాయదుర్గం : ''ఐటీ హబ్‌గా ఉన్న తెలంగాణను ప్రపంచ ఐటీ సంస్థల చిరునామాగా మార్చాం. దాంతో మైక్రోసాఫ్ట్, విప్రో, అమెజాన్ వంటి మేటి ఐటీ సంస్థల కొత్త క్యాంపస్‌లు, జీసీసీలు హైదరాబాద్‌కు తరలివస్తున్నాయి. కృత్రిమమేధ నగరం, స్కిల్స్ యూనివర్సిటీలతో కూడిన భారత్ ఫ్యూచర్ సిటీని త్వరలో ఆవిష్కరించనున్నాం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన 16 నెలల్లో రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి'' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ కొత్త కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ''యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తూ... ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో లక్షకుపైగా ఉద్యోగాలు ఇప్పించాం. తాజాగా రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగ యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, సొంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు ఇప్పిస్తున్నాం. రాష్ట్రంలోని 66 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు వివిధ పథకాలను అమలు చేస్తున్నాం.

**అన్ని రంగాల్లో ప్రథమ స్థానం మనదే**

ప్రభుత్వ నిర్ణయాలు, అమలు చేస్తున్న విధానాలతో అన్ని రంగాల్లో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో కొనసాగుతోంది. ఉపాధి, ఉద్యోగ కల్పన, పోలీసింగ్, ద్రవ్యోల్బణం అదుపులో నంబర్‌వన్‌గా నిలిచాం. దావోస్‌కు వెళ్లినప్పుడు మన రాష్ట్ర ప్రతిభను చూసి వివిధ సంస్థలు రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. త్వరలో డ్రైపోర్టును ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్‌లోని బందరు పోర్టుతో అనుసంధానించనున్నాం. ఐటీరంగంతోపాటు లైఫ్ సైన్సెస్‌లోనూ వేగంగా ముందుకు వెళ్తున్నాం'' అని వివరించారు.

**గ్లోబల్ వాల్యూ సెంటర్‌గా హైదరాబాద్**

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... ''తెలంగాణలో నైపుణ్యాల విశ్వవిద్యాలయంతోపాటు డిజిటల్, కృత్రిమమేధ యూనివర్సిటీలను ప్రారంభించనున్నాం. భావి నగరంలో మరో రెండు నెలల్లోనే కృత్రిమమేధ వర్సిటీ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఐటీ సంస్థలు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తెరవెనుక చాలా శ్రమిస్తోంది. భవిష్యత్తులో హైదరాబాద్‌ను 'గ్లోబల్ వాల్యూ సెంటర్'గా రూపొందిస్తాం'' అని తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముమ్మందు మరింత విస్తరిస్తామని ఆ సంస్థ సీఈవో సమీర్‌ధీర్ వెల్లడించారు. తమ కంపెనీలో ప్రస్తుతం 2,700 మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లున్నారని వచ్చే ఐదేళ్లలో 5,000 మందికి ఉద్యోగాలివ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, క్వాంటమ్ సిస్టమ్స్ సీఈవో శ్రీని వీరవెల్లి, మాదాపూర్ డీసీపీ వినీత్, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిందూర్ విజయవంతమైంది

(మొదటిపేజీ తరువాయి)

వ్యవస్థలు పూర్తిగా పని చేస్తున్నాయని, అవసరమైతే భవిష్యత్తులో ఏవైనా మిషన్లను చేపట్టడానికి అవి సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్ ఖాన్ వైమానిక స్థావరాలపై దాడి దృశ్యాల వీడియోలను రక్షణశాఖ అధికారులు ప్రదర్శించారు. పాకిస్థాన్‌కు చెందిన మిరాజ్ ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్లు పేర్కొన్నారు. దాని శకలాలు వీడియోలో కనిపించాయి. అణ్వాయుధాల నిల్వలు ఉన్నట్లు చెబుతున్న పాక్‌లోని కిరానాహిల్స్‌పై భారత వాయుసేన ఎలాంటి దాడులు చేయలేదని స్పష్టంచేశారు.

# భారత్‌పాక్ అణుయుద్ధాన్ని మేమే ఆపాం

(మొదటిపేజీ తరువాయి)

ఈ కాల్పుల విరమణ శాశ్వతమని భావిస్తున్నా. అణ్వస్త్రాలు కలిగివున్న ఈ దేశాల మధ్య ప్రమాదకరమైన ఘర్షణను అంతం చేశాం. అణు యుద్ధం చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్న రెండు దేశాలను విరమింపజేశాం'' అని ట్రంప్ అన్నారు. భారత్, పాకిస్థాన్‌లకు చెందిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)లు తమంత తాముగా అవగాహనకు వచ్చారని, ఈ వ్యవహారంలో మరెవరి ప్రమేయం లేదని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్న నేపథ్యంలో ఆయన మరోసారి ఇలాంటి ప్రకటన చేయడం గమనార్హం.

**నాలా ఎవరూ వాణిజ్యాన్ని వాడుకోలేదు**

''ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల నివారణకు బహుశా ఎవరూ నా మాదిరిగా వాణిజ్యాన్ని వాడుకోలేదు. నా హెచ్చరికల ఫలితంగా అకస్మాత్తుగా వాళ్లు ఘర్షణ ఆపేస్తామని చెప్పారు. అలాగే చేశారు కూడా. అందుకు చాలా కారణాలున్నాయి. అన్నిటికంటే పెద్ద కారణం వాణిజ్యమే. మేం భారత్, పాకిస్థాన్‌లతో చాలా వాణిజ్యాన్ని చేయబోతున్నాం. భారత్‌తో ఇప్పటికే చర్చలు జరుపుతున్నాం. త్వరలో పాకిస్థాన్‌తోనూ మాట్లాడతాం. అణు యుద్ధాన్ని మేమే నివారించాం. ఇరు దేశాల మధ్య సైనిక ఘర్షణ అణు యుద్ధంగా మారి ఉండేదని నేను భావిస్తున్నాను. లక్షల మంది మరణించేవారు. విపత్తును నివారించినందుకు గర్విస్తున్నాను. ఈ విషయంలో మా ఉపాధ్యక్షుడు వాన్స్, విదేశాంగమంత్రి మార్కో రూబియోలు చాలా కష్టపడ్డారు. వారికి కృతజ్ఞతలు'' అని ట్రంప్ అన్నారు.

**భారత్-పాక్ ప్రత్యక్ష చర్చలకు మద్దతు**

భారత్‌పాక్‌ల మధ్య ప్రత్యక్ష చర్చలకు మద్దతిస్తామని అమెరికా ముందుకు వచ్చింది. అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో ఈ అంశంపై బ్రిటన్ విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ లామీతో మాట్లాడారు. కాల్పుల విరమణ కొనసాగించడం, రెండు దేశాల మధ్య కమ్యూనికేషన్ మార్గాలను తెరిచి ఉంచడం ఎంతో ముఖ్యమని ఇరువురు నేతలు అభిప్రాయపడినట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్ తెలిపారు. ఇరుదేశాలు ప్రత్యక్షంగా చర్చలు జరపడానికి అమెరికా సాయం చేస్తుందని రూబియో పునరుద్ఘాటించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే ప్రయత్నాలను ప్రోత్సహిస్తామన్నారు.

**వాణిజ్యం ప్రస్తావనకే రాలేదు: భారత్**

ఉద్రిక్తతలకు తెరదించని పక్షంలో వాణిజ్యం నిలిపేస్తామంటూ భారత్, పాకిస్థాన్‌లకు చెప్పామని.. ఈ క్రమంలోనే ఆ రెండు దేశాలూ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యల్ని భారత్ తిప్పికొట్టింది. 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతున్న సమయంలో ఆయా సందర్భాల్లో అమెరికా ప్రతినిధులతో భారత ప్రతినిధులు ఫోన్‌లో మాట్లాడారని.. ఎక్కడా వాణిజ్యం ప్రస్తావన రాలేదని స్పష్టం చేసింది. ''కాల్పుల విరమణకు, వాణిజ్యానికి సంబంధం లేదు'' అని అధికార వర్గాలు తెలిపాయి.

# రాష్ట్రంలోని స్థానికేతర కోటా ఇక పూర్తిగా మనవాళ్లకే

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించనున్నారు. ఫలితంగా 202526 విద్యా సంవత్సరంలో స్థానికేతర కోటా 15% సీట్లనూ రాష్ట్ర విద్యార్థులే పొందనున్నారు. ఇప్పటి వరకు ఈ సీట్లలో తెలంగాణకు చెందిన వారికి అవకాశం కల్పిస్తుండగా.. ఇక నుంచి ఈ సీట్లకు పోటీ పడటానికి తెలంగాణ, ఇతర రాష్ట్రాల వారికి అవకాశం ఉండదు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఉన్నత విద్య, వృత్తి విద్య కోర్సుల్లో ప్రవేశాలు, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిబంధనల్లో స్థానిక, స్థానికేతరను స్పష్టం చేస్తూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సోమవారం వేర్వేరుగా మూడు ఉత్తర్వుల (జీవో20, 21, 22)ను జారీ చేశారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం అక్కడి వర్సిటీల్లోని 15% కోటాలో ఏపీ వారికి అవకాశం లేకుండా ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం సైతం ఇక్కడి వర్సిటీల్లో తెలంగాణ వారికి అవకాశం లేకుండా ఉత్తర్వులు జారీ చేసింది. కన్వీనర్ కోటా సీట్లు 70%లో 85% సీట్లను స్థానికులకు కేటాయిస్తారు. స్థానికత ఏపీలో రెండు రీజియన్‌లుగా ఉంటుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రీజియన్‌లుగా దీన్ని నిర్ణయిస్తారు. ఉమ్మడి ఏపీ, విభజన అనంతరం 10 ఏళ్ల పాటు ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర, ఉస్మానియా రీజియన్లుగా సీట్ల భర్తీ చేపట్టగా.. ఇప్పుడు ఉస్మానియా రీజియన్‌ను తొలగించారు. ఇక నుంచి ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర రీజియన్‌ల వారీగా మాత్రమే సీట్లను భర్తీ చేయనున్నారు.

**ఆంధ్ర రీజియన్‌లో ఎవరొస్తారంటే..**

ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు ఆంధ్ర రీజియన్ (ఏయూ) పరిధిలో ఉంటాయి. ఇక్కడి విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులను ఏయూ రీజియన్‌కు లోకల్‌గా పరిగణిస్తారు.

# బుద్ధవనంలో ముద్దుగుమ్మలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంగణంలో సందడి చేశారు. గౌతముడి మహాపాదుకలకు పుష్పాంజలి ఘటించి, మహాస్తూపంలో ధ్యానం చేశారు. జాతకవనంలో బుద్ధుడి జీవనక్రమాన్ని తెలిపే శిల్పాలను చూసి అచ్చెరువొందారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి2025 పోటీల్లో పాల్గొంటున్న ప్రపంచ దేశాల భామలు బుద్ధపూర్ణిమను పురస్కరించుకుని నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లోని బుద్ధవనం ప్రాజెక్టును సోమవారం సాయంత్రం సందర్శించారు. 110కి పైగా దేశాల సుందరీమణులు పాల్గొంటున్న ఈ పోటీలు శనివారం ప్రారంభమైన తర్వాత ఏర్పాటు చేసిన మొదటి పర్యటన ఇది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక సంపదను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆసియా, ఓషియానా దేశాలకు 22 మంది భామలు పాల్గొన్నారు. తెలంగాణ పర్యాటక శాఖ, నల్గొండ జిల్లా యంత్రాంగం జానపద, గిరిజన నృత్య కళాకారులతో వారికి సాదరంగా స్వాగతం పలికింది.

**పర్యటన సాగిందిలా..**

హైదరాబాద్ నుంచి పర్యాటక శాఖ ప్రత్యేక బస్సుల్లో బయలుదేరిన పోటీదారులు మధ్యాహ్నం 3 గంటలకు నల్గొండ జిల్లా చింతపల్లి సమీప అతిథిగృహానికి చేరుకొని కాసేపు ఆగారు. అక్కడి నుంచి నాగార్జున సాగర్‌లోని విజయవిహార్ అతిథిగృహానికి చేరుకున్నారు. నాగార్జునసాగర్ చెంత ఫొటోషూట్ ముగించుకుని సాయంత్రం 6గంటలకు బుద్ధవనానికి వచ్చారు. అనంతరం మహాస్తూపం వద్ద కూడా ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా హలో వరల్డ్ నమస్తే.. తెలంగాణ జరూర్ ఆనా అంటూ నినాదం ఇచ్చారు. స్తూపంలోకి వెళ్లి బౌద్ధ భిక్షువులతో కలిసి ధ్యానం చేశారు. సాయంత్రం 7గంటల నుంచి జాతకవనంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదిస్తూ... స్థానిక కళాకారులతో కలిసి కాసేపు నృత్యం చేశారు. ఎల్ఈడీ తెరపై తెలంగాణలో బౌద్ధం గురించి వీడియో ప్రదర్శన వీక్షించారు. ఈ ప్రాంత ప్రాముఖ్యతను ప్రాజెక్ట్ కన్సల్టెంట్ ఈమని శివనాగిరెడ్డి అతిథులకు వివరించారు. ఇక్కడే ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు అనంతరం సుందరీమణులు చింతపల్లి మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఎమ్మెల్యేలు జయవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు చార్మినార్ నుంచి లాడ్‌బజార్ వరకు హెరిటేజ్ వాక్ చేయనున్నారు. 6 నుంచి 9 గంటల వరకు చౌమొహల్లా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన విందులో పాల్గొంటారు.

# పాకిస్థాన్ అణు స్థావరాలను భారత క్షిపణులు తాకాయా?

(మొదటిపేజీ తరువాయి)

ప్రసక్తే లేదన్న సందేశం ఇచ్చేందుకే ఆ దాడులను భారత్ కచ్చితత్వంతో నిర్వహించిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. మే 9 అర్ధరాత్రి, 10వ తేదీన పాకిస్థాన్‌లోని కీలక వాయుసేన స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశామని భారత్ ప్రకటించింది. పూర్తి స్వదేశీ ఆయుధాలతో దాడి చేసి 11 వాయుసేన స్థావరాలను దెబ్బతీసినట్లు తెలిపింది. వీటిలో ఒక దాడి పాక్ న్యూక్లియర్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రాంగణంలో జరిగినట్లు తెలుస్తోంది. పాక్ చెప్పుకొంటున్న ప్రధానబలం అణ్వస్త్రం. ఆ బలంపైనే దాడి చేస్తే దేశ నాశనం తప్పదని పాక్ సైనిక నాయకత్వం వెన్నులో వణుకుపుట్టి అమెరికాను ఆశ్రయించిందన్న వాదన వినిపిస్తోంది. ఈ వాదనల్లో నిజానిజాలను ఇటు భారత్ గానీ, అటు పాకిస్థాన్ గానీ నిర్ధరించలేదు. ఈ విషయంపై అంతర్జాతీయ మీడియా సహా సోషల్ మీడియాలో సైనిక వ్యవహారాల నిపుణులు చేసిన చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రావల్పిండిలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ సమీపంలో ఇండియన్ ఆర్మీ ప్రిసిషన్ స్ట్రైక్స్ చేసింది. దానికి అతి చేరువలో పాక్ న్యూక్లియర్ కమాండ్ కంట్రోలు ఉంది. అణ్వాయుధాలను నియంత్రించడం, నిల్వ చేయడంలో దీని పాత్ర అత్యంత కీలకం. దీనికి అతి సమీపంలో దాడి చేయడమంటే పాకిస్థాన్ అణ్వాయుధాలను క్షణాల్లో భారత్ ధ్వంసం చేయగలదన్న సందేశం ఇచ్చినట్లే అని రాండ్ కార్పొరేషనుకు చెందిన డెరెక్‌జే గ్రోస్మన్ అనే మిలిటరీ వ్యవహారాల నిపుణుడు చెప్పారు. ఇది అన్ని లక్ష్యాల పైనా అత్యంత కచ్చితమైన దాడులను నిర్వహించే సత్తా భారత్‌కు ఉందని చెప్పడమేనని వివరించారు. అమెరికా జోక్యానికి ముందు భారత్, పాక్ ఘర్షణ అతిప్రమాదకరంగా ఉందని.. ఆ దాడుల తర్వాతే అమెరికా రంగంలోకి దిగి కాల్పుల విరమణ చేసుకోవాలని సర్దిచెప్పినట్లు ఆయన వెల్లడించారు.

**భారత్ లక్ష్యం అదే**

సర్గోదాలోని కీలక ఎయిర్‌బేస్ కిరానా హిల్స్‌ను భారత్ లక్ష్యంగా చేసుకొంది. కీలక ఆయుధాలను మోహరించే ఈ స్థావరంపై బాంబులు, క్షిపణులు, డ్రోన్లతో అత్యంత కచ్చితత్వంతో విరుచుకుపడినట్లు భారత్ అధికారిక ప్రకటన చేసింది. ఈ బేస్‌లోనే అణు వార్‌హెడ్లను సైతం పాక్ నిల్వ చేసి ఉంచింది. ఇక్కడ భారత్ దాడులను పాక్ పత్రిక 'డాన్' ధ్రువీకరించిందని ఈథన్ అనే ఓ పరిశీలకుడు 'ఎక్స్'లో పోస్టు చేశారు. పాక్ అణ్వస్త్రాల భద్రతకు అమెరికాతో అవగాహన ఉందని, అందుకే తొలుత వాషింగ్టన్‌ను పాక్ ఆశ్రయిస్తుందని 'న్యూయార్క్ టైమ్స్' గతంలో ప్రచురించిన ఓ కథనాన్ని ఆయన పోస్టు చేశారు. దీంతో ఆందోళన చెందిన అమెరికా వెంటనే భారత్‌తో సంప్రదింపులు జరిపిందన్నారు. పాక్ రెచ్చగొడితే మరింత విధ్వంసకరంగా ప్రతిస్పందిస్తామని భారత్ ఇప్పటికే తేల్చి చెప్పింది. చివరకు భారత్ దాడుల తీవ్రతకు వణికిపోయిన పాక్ కాళ్లబేరానికి వచ్చినట్లు తెలుస్తోంది. భారత్ మొదటి లక్ష్యం ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయడమే కానీ, పాక్ సైనిక స్థావరాలు కాదు. లక్ష్యం నెరవేరడంతో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించినట్లు సమాచారం.

**3 గంటల్లో ఖేల్ ఖతం**

11 పాకిస్థానీ వాయు స్థావరాలపై ప్రెసిషన్ స్ట్రైక్స్‌ను కేవలం 3 గంటల్లోనే పూర్తిచేసినట్లు భారత సైన్యం ప్రకటించింది. వాటిలో నూర్‌ఖాన్ బేస్ ప్రధానమైంది. ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ సహా ఉన్నతస్థాయి జనరల్స్ ఇక్కడ భేటీ అవుతారు. గగనతల రీఫ్యూయలర్ ట్యాంకర్లు, భారీ రవాణా విమానాలు ఇక్కడే ఉంటాయి. అత్యాధునిక విమానాలకు కేంద్రం రఫీఖీ బేస్. ఇక్కడ అత్యవసర ల్యాండింగ్ స్ట్రిప్‌లు ఉన్నాయి. మురీద్ బేస్‌లో మానవరహిత డ్రోన్లను నిల్వ చేస్తారు. సర్గోదాను పాక్ అణునాడిగా చెబుతారు. భొలారీ స్థావరంపై భారత్ చేసిన దాడిలో పాక్‌కు చెందిన స్క్వాడ్రన్ లీడర్, నలుగురు వాయుసేన సిబ్బంది సహా 50 మంది చనిపోయారు. 20 శాతం మేర ఎయిర్‌ఫోర్స్ మౌలిక సదుపాయాలు, ఎఫ్16, జేఎఫ్17 ఫైటర్లు ధ్వంసమయ్యాయి.

# అశక్త సైన్యాధ్యక్షుడి అస్తిత్వ ఆరాటం!

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యాంగ అధికరణం 370 రద్దు తర్వాత... కశ్మీర్‌లో పర్యాటకం భారీగా పుంజుకోవడంతో హోటళ్లు, రిసార్ట్‌లూ పెరిగాయి. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. తొలిసారిగా దిల్లీశ్రీనగర్‌లను కలుపుతూ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఆరంభించాలనీ భారత్ నిర్ణయించింది. కశ్మీర్ లోయలో సాధారణ పరిస్థితులు నెలకొనటం పాక్ ప్రభుత్వం, సైన్యంలోని ఉగ్రవాద మద్దతుదారులకు కంటగింపుగా మారింది. నిజానికి పాకిస్థాన్‌లోని పాలకులు, సైనికాధికారులందరూ కశ్మీర్ విషయంలో భారత్‌తో కఠిన వైఖరి అవలంభించలేదు. గతంలో పాకిస్థాన్ వైమానిక దళాధిపతిగా ఉన ఎయిర్‌చీఫ్ మార్షల్ జుల్ఫికర్ అలీఖాన్‌లాంటి వారు.. 'కశ్మీర్‌ను భారత్ నుంచి తీసుకోలేం.



## ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో వేగం పెంచాలి, ఖచ్చితత్వాన్ని పాటించాలి

**: అధికారులకు బోధన్ సబ్ కలెక్టర్ ఆదేశాలు**



బోధన్ డివిజన్, వర్ని, కోటగిరి మండలాలు, మే 12, సమయం న్యూస్: నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సోమవారం వర్ని, కోటగిరి మండలాల్లోని ఇందిరమ్మ ఇండ్లు సర్వే పురోగతిని సమీక్షించారు. ఎంపీఓ కోటగిరి, ఎంపీడీఓ వర్నిలతో కలిసి, ఆయన వర్ని మండలంలోని పొట్టి గుట్ట తండా మరియు కోటగిరి మండలంలోని జల్లెపల్లి, కల్లూరు గ్రామాలకు క్షేత్రపర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో గ్రామాల్లో క్షేత్ర సిబ్బందితో ప్రత్యక్షంగా ముచ్చటించారు. సర్వే ప్రక్రియలో సేకరిస్తున్న డేటాను పరిశీలించి, ప్రామాణికంగా ఉండేలా మార్గదర్శనాలు అందించారు. ప్రతి ఇంటి వివరాలను సక్రమంగా నమోదు చేసి, బాధితులకు హక్కులు లభించేలా సర్వే నిర్వహించాలన్నది ఆయన ఆదేశం. సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన సబ్ కలెక్టర్ ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో పారదర్శకత, సమర్థత కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించిన మాజీ మంత్రి

* **బోధన్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై ఆసుపత్రి అధికారులతో సమీక్ష సమావేశ నిర్వహణ**

బోధన్ పట్టణం, మే 12, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని మాజీ మంత్రి, స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సోమవారం పర్యవేక్షించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, మౌలిక వసతుల గురించి రోగులు, సిబ్బందితో మాట్లాడి సమాచారం సేకరించారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలను చర్చించారు.

* **ఆరోగ్యసేవల మెరుగుదలపై వ్యాఖ్యలు**





మీడియాతో మాట్లాడిన సందర్భంగా, మాజీ మంత్రి సుదర్శన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. వైద్యుల కొరత ఉన్నా, ప్రజలకు చికిత్స అందించడంలో ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

* **బోధన్ ఆసుపత్రి సంఖ్యలు**

బోధన్ ఆసుపత్రిలో నెలకు సగటున 15,000 ఔట్ పేషంట్లు, 7,000 ఇన్ పేషంట్లు వైద్య సేవలు పొందుతున్నారని, ప్రతి నెల 117 ప్రసవాలు జరుగుతున్నాయని వెల్లడించారు. రానున్న 15 రోజుల్లో ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించనున్నట్లు ప్రకటించారు.

* **ఇంటర్నేషనల్ నర్సింగ్ డే కార్యక్రమం**

ఇంటర్నేషనల్ నర్సింగ్ డే సందర్భంగా ట్రైనీ నర్సులతో మాట్లాడి వారి శిక్షణ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాహుల్, ఆర్ఎంవో రహీం, వైద్య సిబ్బంది విగ్నేశ్వర్, ప్రవీణ్, సోఫీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే సుదర్శన రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన యంత్రాలు, మెడికల్ సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.



## జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే కార్యాలయం వెంకటేష్

అంబర్ పేట,మే, 12(సమయం న్యూస్) : అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తన క్యాంప్ కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో డిఇఇ ప్రశాంతి, ఎఇ నికిత, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, నరేందర్, దుర్గ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.





# ఎండిన ప్రకృతి వనం!




* **లోపల అంతా అపరిశుభ్రత**
* **మందుబాబులకు అడ్డాగా మారిన వైనం**
* **నీరు పెట్టే దిక్కు లేక ఎండిపోయిన చెట్లు**
* **పర్యవేక్షణ కరువు పట్టనట్లుగా మున్సిపల్ శాఖ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 12(సమయం న్యూస్): కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో పల్లె ప్రకృతి వనాలు ఎండిపోయి కనిపిస్తున్నాయి. పచ్చదనంతో కళకళలాడాల్సిన వనాలు వెలవెల పోతున్న పరిస్థితి నెలకొంది. పర్యవేక్షణ లేని కారణంగానే ఈ ప్రకృతి వనాలు అధ్వానంగా మారినట్లుగా ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పల్లెల్లో పచ్చదనం నింపి చెట్లను పెంచి వాటి పచ్చదనం నుంచి వచ్చే స్వచ్ఛమైన గాలితో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ప్రతి గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ వార్డుల్లో పల్లె ప్రకృతి బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. ప్రతి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం అక్కడ ఉన్న ప్రభుత్వ, ఆటవీ భూముల వెసులుబాటును బట్టి ఎకరం నుండి ఐదు ఎకరాల భూమిని సేకరించి చెట్లను పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందు కోసం ఎన్ఆర్ జిఎస్ గ్రామపంచాయతీ హరితహారం పేరుతో నిధులు మంజూరు చేసి ప్రతి పల్లె ప్రకృతి వనాల్లో నీడనిచ్చే చెట్లతో పాటు పండ్ల మొక్కలు ప్రకృతి అందాలనిచ్చే మొక్కలను తెచ్చి నాటారు. ఇక్కడ వరకు ప్రభుత్వ లక్ష్యం బాగానే ఉన్నా దాన్ని ఆచరణలో అధికారుల చిత్తశుద్ధి లోపించడంతో అనుకున్న లక్ష్యం నెరవేరునట్లు కనిపిస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా పచ్చగా ఉన్న పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి వెలవెలబోతున్నాయి. మున్సిపల్ అధికారుల పంచాయతీ కార్యదర్శుల అలసత్వంతో వాటిని నిర్వహణను గాలికొదిలేయడంతో నాలుగు సంవత్సరాల పాటు ఏపుగా పెరిగిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి జీవచ్ఛవంలా నేలకొరిగాయి. ప్రభుత్వాలు మారడమో, అధికారుల నిర్లక్ష్యమో, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమో, తెలియదు కానీ మున్సిపల్ మండలంలోని పలు పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలు నేడు నిరాదరణకు గురై వెల వెల పోతున్నాయి.

**చెట్లు నాటారు ఎండ కొట్టారు...!**

పల్లె పకృతి వనాల కోసం కోట్లు లక్షలు ఖర్చు చేసిన ప్రభుత్వం వాటి నిర్వహణలో శ్రద్ధ పెట్టకపోవడంతో నేడు ఎండిపోయి మోడువారి పోయాయి. నాలుగు సంవత్సరాల క్రితం పచ్చగా ఉండి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి దర్శణమిస్తుండడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు పోకిరీలకు అడ్డగా మారి పోయాయనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు మున్సిపాలిటీ తోపాటు మండలంలోని పల్లె ప్రకృతి వనాల దుస్థితిపై దృష్టి సారించి పల్లె ప్రకృతి వనాలకు గత వైభవాన్ని తేవాలని ప్రజలు కోరుతున్నారు.



**అభివృద్ధిలోకి తేవాలి....**

మున్సిపాలిటీ గ్రామపంచాయతీలలో అధ్వానంగా మారిన పల్లె ప్రకృతి వనాలను అభివృద్ధిలో తీసుకొచ్చేందుకు సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కోట శివ శంకర్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని ప్రగతి మైదానం ప్రక్కనున్న పల్లె ప్రకృతి వనం అద్వానంగా మారిందని ఆరోపించారు. ఫలితంగా మందు బాబులకు అడ్డాగా మారినట్లు తెలిపారు. పచ్చదనంతో కళకళలాడాల్సిన ప్రకృతి వనం వెలవెల పోవడం బాధాకరమన్నారు. ఎండాకాలం సమయంలో ఆహ్లాదం వాతావరణాన్ని వీక్షించేందుకు ప్రకృతి వనాలు శుభ్రంగా లేకపోవడం పట్ల ప్రజలకు అసౌకర్యంగా మారిందని తెలిపారు. అధికారులు ఈ విషయాన్ని గుర్తించి ప్రకృతి వనాలను ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోట శివశంకర్ విజ్ఞప్తి చేశారు.



## బోధన్ గ్రంథాలయంలో కొత్త కంప్యూటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

* **డిజిటల్ విద్యకు తోడ్పాటు***

బోధన్ పట్టణం, మే 12, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రజా గ్రంథాలయంలో సోమవారం నాడు నూతన కంప్యూటర్ల ప్రారంభోత్సవాన్ని మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

* **విద్యార్థుల కోసం డిజిటల్ వనరుల కల్పన**

ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఆన్లైన్ విద్య అభ్యాసానికి ఉపకరించేలా గ్రంథాలయ శాఖకు ఐదు కంప్యూటర్లను ప్రభుత్వం తరఫున అందించాం," అని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి అభ్యర్థన మేరకు వీటిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించి ఆన్లైన్ తరగతులు, ప్రాజెక్ట్లు, ఇంటర్నెట్ ఆధారిత అధ్యయనంతో తమ భవిష్యత్తు మెరుగుపర్చుకోవాలని, ఉద్యోగాలు సంపాదించాలని సూచించారు.

* **తెలంగాణ ప్రభుత్వ విద్యా దృష్టికోణం**

"సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యరంగానికి ప్రభుత్వ ప్రాధాన్యతనిస్తూ పలు పథకాలు అమలు చేస్తోంది," అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అభివృద్ధిలో భాగంగా బోధన్ గ్రంథాలయాన్ని టెక్నాలజీ కేంద్రంగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్, నూడా చైర్మన్ కేశ వేణు, ఎసిపి శ్రీనివాస్, పట్టణ సిఐ వెంకట నారాయణ, పిసిసి డెలిగేట్ గంగా శంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, అంకు దామోదర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టండి

* **నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి**
* **శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
* **భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 12(సమయం న్యూస్):ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు. సోమవారం ఎస్పీ రోహిత్ రాజు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మట్కా జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని



సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.



# వెంకట్రావుపేట లో అన్నమాచార్య విగ్రహావిష్కరణ

* **దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి**

తోగుట. మే 12 (సమయం న్యూస్) : తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామంలో స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి టిటిడి మెంబర్ గా ఉన్నప్పుడు దళిత గోవిందం దేవాలయాన్ని ఏర్పాటు చేసి అన్నమాచార్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అన్నమాచార్య జయంతి పురస్కరించుకొని ఈరోజు వారి కొడుకు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నమాచార్య విగ్రహావిష్కరణ చేసి ప్రత్యేక పూజలు చేసినారు. కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి. ఉపాధ్యక్షులు అనిల్. తాజా మాజీ ఎంపీపీలు గాంధారి నరేందర్ రెడ్డి. రవీందర్. నర్సింలు గౌడ్.మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాగాల కొండల్ రెడ్డి. ఎన్నం భూపాల్ రెడ్డి. బుస నిరంజన్ రెడ్డి. దేవునూరి పోచయ్య. పంది రాజు. బేజనమైన రాములు. గ్రామ పార్టీ అధ్యక్షులు ఒలపు నారాయణ. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# కన్నుల పండుగ గా శ్రీ వేణు గోపాలస్వామి కళ్యాణ మహోత్సవం

తొగుట, మే 12 (సమయంన్యూస్) : మండలంలోని వెంకట్రావుపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం లో రాయారావు అరుణ రఘుపతి రావు, గ్రామస్థుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన శ్రీ వేణుగోపాల స్వామి రుక్మిణి, సత్యభామ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం నేత్ర పర్వంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు జీడికంటి రాజు చార్యులు ఆధ్వర్యంలో రూత్వికులు ఉదయం హోమం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక హనుమాన్ దేవాలయం నుండి శ్రీ వేణుగోపాల స్వామి వారిని మంగళ వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలతో ఘనంగా ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళ్యాణోత్సవం అశేష భక్త జనుల మధ్య వైభవంగా జరిగింది.అర్చకులు కళ్యాణ విశిష్టతను వివరించారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, తొగుట సి ఐ లతీఫ్, ఎస్ ఐ రవికాంత్ రావు, ఏ ఎస్ ఐ రాంరెడ్డి లు కళ్యాణోత్సవ కార్యక్రమం కు హాజరవగా, వారిని అర్చకులు ఘనంగా సన్మానించారు. సాయంత్రం నిర్వహించిన స్వామి అమ్మవార్ల ఊరేగింపు కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 12(సమయం న్యూస్): లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం లోనీ బౌద్ధ ఆరామాల దగ్గర సోమవారం బుద్ధుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షురాలు కొచ్చర్ల కమలా రాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా సింగరేణి జీఎం పర్సనల్ కవిత నాయుడు, ఎక్స్ జిఎం శనగ వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ యూనియన్ నాయకులు అంతోటి నాగేశ్వరరావు, సింగరేణి డాక్టర్ ఇన్నయ్య, సింగరేణి జీఎం మేకల కనకయ్య, సింగరేణి జీఎం బత్తుల శ్రీనివాసరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తుంపురు శివ, సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, సింగరేణి డీజీయం అజయ్, కైరో ప్రొక్టర్ సుగుణ రావు, తుడుం దెబ్బ నాయకులు కొమరం బుచ్చయ్య, మాదిగ జేఏసీ నాయకులు వేల్పుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గత ధరణి లో సాంకేతిక నిషేధిత భూమి

* **నేటి భూ భారతిలో రైతు సొంత భూమి**
* **ఏండ్ల నాటి భూ సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**
* **ప్రజావాణిలో నే రైతుతో తంబు (వేలిముద్ర) వేయించి భూ పట్టా పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ మాధురి**
* **సంతోషం వ్యక్తం చేసిన రైతు, రైతు కుటుంబ సభ్యులు**

సంగారెడ్డి మే 12 (సమయం న్యూస్)



: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మచ్చనూర్ గ్రామానికి చెందిన బేగరి శివయ్యకు సర్వేనెంబర్ 267/అ లో13 గుంటల పట్టా భూమి ఉంది. అయితే 2018 నుంచి ధరణిలో భూ వివరాలు పరిశీలిస్తే ఆ భూమి ధరణి సాంకేతిక నిషేధిత జాబితాలో ఉంది. ఆ రైతు సార్లు అధికారుల చుట్టూ కోట్ల చుట్టూ తిరిగి తిరిగి సమస్య పరిష్కరించక అలసిపోయాడు. గత మాసంలో ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశాడు. ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించే విధానంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రత్యేకత చొరవ చూపుతూ ఈ సమస్యను ధరణి సాంకేతిక నిషేధిత సమస్య నుండి నేటి భూభారతి చట్టం తో ఆ సమస్యను వెంటనే పరిష్కరించి నిషేధిత జాబితా నుండి రైతు సొంత భూమిగా మార్చి నేటి ప్రజావాణి కార్యక్రమంలోనే తంబు (వెలిముద్ర) వేయించి సమస్యను చాలా త్వరగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిష్కరింపజేశారు. పరిష్కరించిన సమస్యను రైతు పట్టా భూమి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి రైతుకు అందజేశారు. 2018 నుంచి ఈ సమస్య ఉందని ఎన్నోసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగానని సమస్య పరిష్కారం కాలేదని నేటి ప్రజావాణిలో తన సమస్య పరిష్కారం దొరకడంతో సంతోషంగా ఉందన్నారు జిల్లా కలెక్టర్ గారికి రైతు బేగారీ చిన్న శివయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

* **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ మే12( సమయం న్యూస్) : భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కుంటాల మండలంలోని అంబుగాం గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి భూసమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూ రికార్డుల్లో తప్పులన్నీ సరిచేసి, భూమిపై యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ హక్కులు, సర్వే నంబర్ల లోపాలు, హద్దుల వివాదాలు, భూసేకరణ సమస్యలపై ప్రజల దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. దరఖాస్తులకు రశీదులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. హెల్ప్ డెస్క్, త్రాగునీరు వంటి సదుపాయాలను స్వయంగా పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గ్రామస్తులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి లేనందున ఇబ్బందులు ఎదురవుతోందని గ్రామస్తులు చెప్పగా, రేపటిలోగా కార్యదర్శిని నియమిస్తామని తెలిపారు. రెవెన్యూ



సదస్సుకు ఎక్కువ మంది ప్రజలు హాజరు కావడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్తులను అభినందించారు. ఈ సదస్సులో భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ కమల్ సింగ్, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుగా భవిత కేంద్రాలు

* **మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి అధికారుల ఆదేశించిన కలెక్టర్**
* **మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మే 12 (సమయం న్యూస్) : దివ్యాంగ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుగా భవిత కేంద్రాలు ఉపయోగపడుతున్నాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో ధ్యాన్చంద్ చౌరస్తా దగ్గర ఉన్న ఎంఈఓ ఆఫీస్ కార్యాలయం దగ్గర ఉన్న భవిత కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, తో కలిసి



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం వెలుపల బయట కలియ తిరిగి కేంద్ర నిర్వహణ తీరు దివ్యాంగ పిల్లలకు అందుతున్న సేవలు నిర్వాహకులను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ భవిత సెంటర్లో ప్రతి సోమవారం నరాలు బలహీనత దివ్యాంగులకు ఫిజియోథెరపీ చికిత్స అందిస్తున్నామని, దివ్యాంగ పిల్లలకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన, అందిస్తున్నామని, భవితా కేంద్రం ఉపాధ్యాయులు కే శ్రీనివాస్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 04 భవిత కేంద్రాలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా భవిత విభాగాలు కలవని వీటన్నిటికీ సుందరీకరణకు మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించినట్లయితే త్వరిత గతిన వసతులు కల్పించి దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు కే శ్రీనివాస్, ఎంఈఓ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'సికింద్రాబాద్ జోన్ లో వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన కమీషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్, మే 12: (సమయం న్యూస్) : సికింద్రాబాద్ జోన్ లో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తార్నాక, చిలకలగూడ, పాటి గడ్డ, రసూల్‌పుర, ప్రకాశ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలించారు. తార్నాక జంక్షన్ ఐల్యాండ్ నిర్మాణ పనులతో పాటు గ్రీనరీ ఇంప్రూవ్మెంట్ పనులను, చిలకలగూడ HCI TI RUB ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. C&D వేస్ట్ తరలించని వారికి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. AOC HCITI ప్రతిపాదిత రోడ్డును తనిఖీ చేశారు. రసూల్‌పురా HCITI ఫ్లైఓవర్ ప్రతిపాదిత స్థలాన్ని, అలైన్‌మెంట్ పనులను, పాటిగడ్డ ROB (రైల్వే ఓవర్ బ్రిడ్జి) - HCITI ఫ్లైఓవర్ రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను కమిషనర్ పరిశీలించారు. ప్రకాశ్‌నగర్ IOC బంక్, HPS సమీపంలోని వాటర్ లాగింగ్ పాయింట్లను పరిశీలించి, తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఆస్తిపన్ను



కు సంబంధించి ఫీల్డ్ డేటా, GIS డేటా, స్కెచ్ ఆధారంగా పూర్తి స్థాయి నివేదికను ఒక వారం లోగా అందించాలని జోనల్, డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. కమీషనర్ వెంట జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో ప్రవేశాలు

* **కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ నారాయణ వెల్లడి**

జిన్నారం, మే 12,సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో గల తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో ప్రవేశాలు జరగనున్నాయని కళాశాల ప్రిన్సిపల్ వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు . 2024 25 విద్యా సంవత్సరం 10వ తరగతిలో




ఉత్తీర్ణత పొందిన బాలురకు, ఈనెల 15వ తేదీన ఉదయం 10 గంటలకు పివిజిటీ కళాశాల హయత్ నగర్ నందు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది . అట్టి కౌన్సిలింగ్ హాజరగు విద్యార్థులు 1) బదిలీ ధ్రువపత్రము ,2)పదవ తరగతి మార్కుల మెమో,3) స్టడీ మరియు కండక్ట్ సర్టిఫికెట్ ,4)కుల ధ్రువీకరణ పత్రము ,5)ఆదాయ ధ్రువీకరణ పత్రము ,6)ఆధార్ జిరాక్స్ ,7)మూడు కలర్ ఫోటోలు,8) రెండు జతల నకలు కాపీలతో హాజరుకావాలని వారు తెలిపారు.ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజావాణి ఫిర్యాదులను బాధ్యతతో పరిష్కరించాలి

**: కమిషనర్ ఆర్.వి.కర్ణన్**

ప్రజావాణికి 62 ఆర్జీలు



హైదరాబాద్, మే 12:(సమయం న్యూస్) ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యత తో త్వరితగతిన పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కమిషనర్ వినతులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆయా విభాగాలకు పంపి తక్షణ చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ... ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ఆయా విభాగాల అధికారులు బాధ్యతగా పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదు ను క్షుణ్ణంగా పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 62 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 40, ట్యాక్స్ సెక్షన్ 6, అడ్మినిస్ట్రేషన్ 3, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎఫ్.ఏ విభాగాలకు 2 చొప్పున, ల్యాండ్ అక్విజిషన్, హెల్త్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 5 ఫిర్యాదులు వచ్చాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 111 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 37, శేరిలింగంపల్లి జోన్ లో 18, ఎల్బీనగర్ జోన్ లో 7, సికింద్రాబాద్ జోన్ లో 34, చార్మినార్ జోన్ లో 14, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క ఆర్జీ అందింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు వేణుగోపాల్, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, వేణుగోపాల్ రెడ్డి, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, నళిని పద్మావతి, ఆయా విభాగాల ఉన్నతాధికారులు, అడిషనల్ సిసిపి గంగాధర్ వీరన్న ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ బి.ఆర్.ఎస్ నేత ప్రీతమ్ దేశాయి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నేత ఎంపీఆర్

బోధన్ పట్టణం, మే 12, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేత, పట్టణ ఉపాధ్యక్షులు ప్రీతమ్ దేశాయి ఇటీవల స్వర్గస్థులయ్యారు. ఈ నేపథ్యంలో, సోమవారం రోజు ప్రీతమ్ దేశాయ్ తండ్రి వెంకటేశ్వర దేశాయ్, తల్లి సునీత దేశాయ్, కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి (ఎంపీఆర్) బోధన్ వచ్చారు. వారు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో తోడుగా ఉన్నట్లు తెలిపారు. బిజెపి నేతలు ప్రీతమ్ దేశాయి సేవలను గుర్తుచేసుకుంటూ ఆయన బోధన్ రాజకీయాల్లో చేసిన కృషిని కొనియాడారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉండనున్నామని ఎంపీఆర్ పేర్కొన్నారు. వారి వెంట బీజేపీ జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, మండల అధ్యక్షులు పసులోటి గోపికిషన్, సుదర్శన్, ఇంద్రకరణ్, ప్రధాన కార్యదర్శి వాసు తదితర నేతలు ఉన్నారు.

# రెడ్ క్రాస్ సేవలను ప్రశంసించిన జిల్లా పాలనాధికారి

నిజామాబాద్, మే 12 :(సమయం న్యూస్) : రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సేవలందిస్తున్న తోట రాజశేఖర్ కు జాతీయ స్థాయిలో రెడ్ క్రాస్ అవార్డు వరించిన సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు రెడ్ క్రాస్ జిల్లా శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న తోట రాజశేఖర్ ను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. గత అనేక సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుండడం అభినందనీయం అని కొనియాడారు. ఈ సందర్భంగా వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రూపొందించిన వడదెబ్బ నివారణ సూచనా పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రజలలో అవగాహన పెంపొందించడంలో రెడ్ క్రాస్ కొనసాగిస్తున్న కృషిని ప్రశంసించారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో బ్లడ్ డొనేట్ సేవలు అందిస్తున్నారని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, ఇంచార్జి ఆర్.డి.ఓ స్రవంతి,



డి.పి.ఓ శ్రీనివాస్ రావు, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, టీఎన్జీఓ ల సంఘం అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు, కోశాధికారి కరిపే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో చండీ హోమం

గుమ్మడిదల , మే 12, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో గల బొంతపల్లి లో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానము నందు సోమవారం చండీ హోమం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం వైశాకి పౌర్ణమి సందర్భంగా నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శశిధర్ గుప్త తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఈ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, ఆలయ అర్చకులు, ధర్మకర్తల మండలి పాల్గొన్నారు.

# సార్ మా సమస్యలు పరిష్కరించండి : ఆదిల్ షరీఫ్

*** జి హెచ్ ఎం సి కమిషనర్ ను కలిసిన ఐ ఎన్ టి యు సి నేతలు**



హైదరాబాద్ మే 12( సమయం న్యూస్) : కమిషనర్ ను కలిసి ఉద్యోగుల సమస్యలను వివరిస్తున్న మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్. రాష్ట్ర ప్రభుత్వానికి, జీహెచ్ఎంసీకి అన్ని విషయాల్లో సహకరిస్తామని, ముందు తమ తమ సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టీయూసీ గుర్తింపు పొందిన మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ నేతలు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ ను కోరారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ నేతృత్వంలో యూనియన్ నేతల బృందం సోమవారం కమిషనర్ ను కలిసి ఉద్యోగులు, కార్మికుల పెండింగ్ సమస్యలను వివరించారు. ఇప్పటికే డిమాండ్ల సాధన కోసం కొన్ని యూనియన్లు సమ్మెకు వెళ్లాలని భావిస్తున్నాయని, తాము అలా కాకుండా సర్కారుకు, జీహెచ్ఎంసీకి సహకరిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆదిల్ షరీఫ్ కమిషనర్ కు సమస్యలను వివరిస్తూ చాలా కాలంగా ఉద్యోగులు పదోన్నతులు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే అర్హులైన ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. క్లాస్ 4 నుంచి అసిస్టెంట్ కమిషనర్ వరకు వివిధ క్యాటగిరీలకు సంబంధించిన పదోన్నతులు పెండింగ్ లో ఉన్నట్లు ఆయన వివరించారు. దీంతో పాటు జీహెచ్ఎంసీ పర్మినెంట్ ఉద్యోగులకు అమలు చేస్తున్న హెల్త్ ఇన్సూరెన్స్ పరిధిని రూ.15 లక్షలకు పెంచాలని కోరారు. రిటైర్డు అవుతున్న ఉద్యోగులకు రిటైర్డ్ మెంట్ రోజునే అన్నిరకాల బెనిఫిట్స్ అందించేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. జీహెచ్ఎంసీ యూనియన్ గుర్తింపు ఎన్నికలు 2020 నుంచి పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే యూనియన్ గుర్తింపు ఎన్నికలు నిర్వహించేలా లేబర్ కమిషనర్ కు సిఫార్సులు చేయాలని కూడా ఆదిల్ షరీఫ్ కమిషనర్ ను కోరారు. ఇటీవల బదిలీ అయిన శానిటరీ జవాన్లకు కొందరికి మెడికల్ గ్రౌండ్స్ ప్రాతిపదికన పాత స్థానంలోనే పోస్టింగ్ లు ఇవ్వాలని కోరారు. యూనియన్ నేతలు విన్నవించిన సమస్యలను విన్న కమిషనర్ ఉద్యోగులు, కార్మికులకు చెందిన వివిధ రకాల సమస్యలను దశల వారీగా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. కమిషనర్ ను కలిసిన వారిలో ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ ఆర్. డి. చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ఏవీఎస్ గాంధీ, ఉమెన్ కమిటీ చైర్ పర్సన్ ఎల్. మెర్సీ, యూనియన్ నేతలు కే. రమేశ్, కదారి రాజు ఉన్నారు.



## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానం

గుమ్మడిదల, మే 12, సమయం న్యూస్ : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుగుతుంది. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి సీజేఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సోమవారం రోజు దేవత మూర్తుల ఊరేగింపు, ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు జరిగాయి. 14వ తేదీ వరకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు, హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాల వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం

*** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ - శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**





ఆసిఫాబాద్ మే 12 ( సమయం న్యూస్) : మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని, జిల్లాలోని రెబ్బెన మండలంలో కొముురవెల్లి నుండి కిష్టాపూర్ వరకు చేపట్టిన రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం జిల్లాలోని రెబ్బెన మండలంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో కొముురవెల్లి నుండి కిష్టాపూర్ వరకు బి. టి. రోడ్డు నిర్మాణం కొరకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ 10 కోట్ల రూపాయల సి ఆర్ ఆర్ నిధులను జిల్లాలో రహదారుల నిర్మాణానికి కేటాయించడం జరిగిందని, కొముురవెల్లి నుండి కిష్టాపూర్ వరకు 2 కోట్ల రూపాయల వ్యయంతో బి టి రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎంతో కాలంగా ఈ ప్రాంతంలో సరైన రోడ్డు సౌకర్యం లేక వాహనదారులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రహదారి నిర్మాణ పనులను వెంటనే చేపట్టి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో 44 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతి గ్రామంలో సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా మారుమూల ప్రాంతాలకు రహదారి సౌకర్యాలు కల్పిస్తూ మండల కేంద్రానికి అనుసంధానం చేసి రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గూడు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని గిరిజనులకు ప్రత్యేక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బి టి రహదారి నిర్మాణ పనులను వర్షాలు ప్రారంభం కాకముందే జూన్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారును ఆదేశించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులపై సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అన్ని గ్రామాలకు బిటి రహదారి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందని, పనులు నాణ్యతగా చేయాలని తెలిపారు. పనులలో జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తిచేసే విధంగా చూడాలని, ఈ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిచే జారీ చేయడమైనది.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును కలిసిన రైతు కమిషన్ బృందం

హైదరాబాద్ మే12( సమయం న్యూస్) : రాష్ట్రంలో 2011 మనీ లెండింగ్ యాక్ట్ మరియు రూల్స్ ను వెంటనే ఇంప్లిమెంటేషన్ చేయాలనీ సీఎస్ ను కోరిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. గత పదేండ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిన రైతు ఆత్మహత్యల కు గల కారణాలు ప్రైవేట్ అప్పులేనని నివేదిక రూపంలో అందించిన రైతు కమిషన్. ప్రవేట్ అప్పులు, వడ్డీరేట్లు ఎక్కువగా ఉండడం వల్ల ప్రధానంగా కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని



వివరించారు సీఎస్ ను కలిసిన వారిలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తో పాటు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, మెంబర్ సెక్రెటరీ గోవిందు, వ్యవసాయ అధికారి హరి వెంకట ప్రసాద్ లున్నారు.



## ఇందిరమ్మ లబ్ధిదారుల ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తోగుట. మే 12 (సమయం న్యూస్) : తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల నిర్మాణ పనులు పరిశీలించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని బేస్ మీట్ వరకు పూర్తి చేసిన వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి. మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య. గ్రామ అధ్యక్షులు బర్రింకల స్వామి. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి. (అమర్) తొగుట తాజా మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి. నాయకులు పాగాల కొండల్ రెడ్డి, భూస నిరంజన్ రెడ్డి, నర్సింలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు ధాన్యపు కుప్పలపైనే అన్నదాత మృతి

**– ఇది సీఎం చేసిన హత్యే: కేటీఆర్**

హైదరాబాద్ మే12(సమయం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన గుగులోతు కిషన్ (51) అనే రైతు పంట కొనుగోలు కేంద్రం వద్ద వడదెబ్బతో ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్... "ఓవైపు ముఖ్యమంత్రి అందాల పోటీల్లో మునిగితేలుతుంటే, మరోవైపు వడదెబ్బకు తాళలేక ఓ రైతు ధాన్యపు కుప్పలపైనే ప్రాణాలు విడిచిన దురదృష్టకర పరిస్థితి కనిపిస్తోంది. ఇది ముమ్మాటికీ ముఖ్యమంత్రి చేసిన హత్యే" అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. "పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టి, రుణమాఫీ పేరిట మోసం చేసి, చివరికి పండిన పంటను కొనక వదిలేయడం వల్లే రైతన్న అనాథలా మారారు. ఇది కేవలం నిర్వాకం కాదు... ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం."అని కేటీఆర్ అన్నారు.

"ఓవైపు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం అకాల వర్షాల్లో కండ్లముందే నాశనమవుతోంది. మరోవైపు మండుతున్న ఎండలను తట్టుకోలేక రైతులు బలవుతున్నారు. ఈ దయనీయ పరిస్థితులకు పూర్తి బాధ్యత దద్దమ్మ కాంగ్రెస్ సర్కారుదే" అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "రైతులు కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి పడిగాపులు పడుతున్నారు. కానీ పట్టించుకునే వాడు లేరు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా? అనే సందేహం ప్రజల్లో పెరుగుతోంది" అని వ్యాఖ్యానించారు. వడదెబ్బకు కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి బలైన గుగులోతు కిషన్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. "ఇప్పటికైనా సీఎం గారికి సోయి ఉంటే, కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి. లేకపోతే రైతుల ఆగ్రహానికి ఈ కాంగ్రెస్ సర్కారు తట్టుకోలేని పరిస్థితికి చేరుకుంటుంది" అని హెచ్చరించారు.



## మిషన్ భగీరథ పనులను పర్యవేక్షించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం మే12(సమయం న్యూస్) : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హయాంలో మంజూరైన నిధులతో నిర్మితమైన భగీరథ ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దాహార్తి తీర్చడానికి ముందస్తు చూపుతో ముందుచూపుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చొరవతో ఓవర్ ట్యాంకులు నిర్మిస్తే ఇప్పటికే నిర్మాణం పూర్తైనప్పటికీ ఇప్పటివరకు ప్రజలకు తాగునీటి సరఫరా ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, గుర్రం సాయి కిరణ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సమైక్య జ్యోతి అశోక్, మరియు పలు అధికారులు గుర్రం గూడా గ్రామానికి చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలసిన నూతన ఏసీపీ లు



హనుమకొండ మే12(సమయం న్యూస్) : కాజీపేట, నర్సంపేట డివిజన్ల నూతన ఏసీపీ లుగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్ రెడ్డి రవీందర్ రెడ్డి సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. నీతి, నిజాయితీలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవాలందిస్తూ, పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన సిపిలకు సూచించారు.

# భూభారతి పైలట్ మండలాల్లో వేగవంతంగా భూసమస్యల పరిష్కారం

* **ఆ నాలుగు జిల్లాల కలెక్టర్లతో**
* **రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్**



హైదరాబాద్ మే12(సమయం న్యూస్): భూ భారతి చట్టాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న మద్దూర్, లింగంపేట, వెంకటాపూర్, నెలకొండపల్లి నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి త్వరితగతిన భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూభారతి అమలుపై సోమవారం నాడు ములుగు, కామారెడ్డి, ఖమ్మం, నారాయణపేట జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం తో భూ సమస్యల పరిష్కారానికి మార్గం సులువు అయిందన్నారు. రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూకార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుందని. ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు లేకుండా వారి భూ సమస్యలను పరిష్కారం చూపిస్తుందని అన్నారు.

దరఖాస్తులపై లోతైన పరిశీలన

రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తులలో వేటినైనా తిరస్కరించాల్సి వస్తే లోతుగా, క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ రోజు నుంచి తహశీల్దార్లకు ఆన్‌లైన్ సమోదు సౌకర్యం కల్పించాం. నాలుగు జిల్లాల పరిధిలో వచ్చిన దరఖాస్తులు, ప్రధాన సమస్యలపై చర్చించి నెలాఖరు కల్లా ఒక పరిష్కారానికి రావాలి. దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఇతర ప్రాంతాల నుంచి అవసరమైన నైపుణ్యవంతులైన సిబ్బందిని పంపించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌కు మంత్రిగారు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలోకూడా ఎప్పటికప్పుడు అర్హుల జాబితాలను ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులకు పంపించి ఆమోదం తీసుకోవాలి. అంతేగాక వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలి. సమావేశంలో సిసిఎల్ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మకరంద్ కూడా పాల్గొన్నారు.

# వైద్యాధికారులు బాధ్యతాయుతంగా, సేవా దృక్పథంతో పని చేయాలి

* **వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ**

వికారాబాద్ మే 12( సమయం న్యూస్) : సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో 30 కోట్ల నిధుల వ్యయంతో నిర్మించిన 300 పడకల సౌకర్యం తో కూడిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభం చేశారు. అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రుల, వైద్య కళాశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, బ్లడ్ బ్యాంక్, వైద్యుల విధుల నిర్వహణ తదితర అంశాలపై వైద్య అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ... జనాభా ప్రాతిపదికన, ప్రజలకు దూరాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పునఃపరిశీలించి రోడ్డు భద్రత సమావేశాలను నిర్వహించి బ్లాక్ స్పార్ట్ లను గుర్తించాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. ప్రమాదాలు సంభవించిన క్రమంలో సత్వర వైద్య సేవలు అందించేందుకు ట్రామా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఒక్కో దానికి 5.5 కోట్ల నిధులను కేటాయించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. డీఎం హెచ్ఓ, సూపరింటెండెంట్ లు జావాబుదారితనంతో ఉండాలని మంత్రి తెలిపారు. ఆసుపత్రుల్లో సంబంధిత అధికారులు అందుబాటులో లేకుంటే ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వేతర ఆసుపత్రులను ఎప్పటికప్పుడు



తనిఖీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి మంత్రి ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులు వైద్య పరమైన నిబంధనలకు అనుగుణంగా నడపాలని మంత్రి తెలిపారు. నూతనంగా మంజూరైన వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధ్యాపకులు, విద్యార్థులు ఇబ్బంది పడకుండా ప్రాధాన్యత క్రమంలో వసతి గృహాలు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణాలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వైద్య కళాశాల, వసతి గృహాలకు సంబంధించి అత్యవసర మరమ్మత్తుల పనులను వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంఇ డాక్టర్ నరేంద్ర కుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ అజయ్ కుమార్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి లు ఉన్నారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు

* **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**
* **తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల అవగాహన కల్పన**
* **ఇక నుంచి మంగళవారం, శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరణ**
* **ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా బోర్డులు ఏర్పాటు చేయాలి**
* **పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, మే 12 (సమయం న్యూస్) : పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త ప్రజలు వేరువేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి వార్డు పరిధిలో చెత్త అధికంగా ఉండే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, డ్రైయిన్ సమస్యల పై వార్డు అధికారులకు పూర్తి పట్టు ఉండాలని అన్నారు. వార్డు అధికారులు ప్రతిరోజు ఉదయం ఫీల్డ్ లో అందుబాటులో ఉండి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ తరలింపు వంటి అంశాలను పరిశీలించాలని, ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేయడం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో ఇక నుంచి మంగళవారం శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరించడం జరుగుతుందని, మిగిలిన రోజులలో తడి చెత్త సేకరిస్తామని, ప్రజలు దీనిని గమనించి వేరు వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో సహకరించే ప్రజలకు అవార్డులు అందిస్తామని అన్నారు. ఒక రోజులోనే మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ఆరు నెలల పాటు కృషి చేస్తే ప్రజలలో నుంచి కూడా మార్పు సాధ్యమవుతుందని , రెగ్యులర్ గా ప్రజలను ఫాలో అప్ చేయాలని అన్నారు. పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు,చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. ఖాళీ స్థలాలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, అక్కడ చెత్త వేయవద్దని బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా పారిశుధ్య నిర్వహణ పై ప్రజల నుంచి మున్సిపాలిటీకి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. మార్కెట్, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రినగరాన్ని సుందరం గా తీర్చిదిద్దండి...

: **బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

* **హన్మకొండ వరంగల్ నగరాల్లో శానిటేషన్ తనిఖీలు....**

వరంగల్ మే 12 (సమయం న్యూస్) : త్రినగరాన్ని సుందరం గా తీర్చిదిద్దాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మిస్ వరల్డ్ 2025 అందగత్తెల పర్యటన నేపథ్యం లో ముందస్తుగా హనమకొండ, వరంగల్ నగరాల్లో కమిషనర్ సోమవారం క్షేత్ర స్థాయి లో శానిటేషన్, హార్టికల్చర్ విభాగాల తనిఖీలు నిర్వహించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మిస్ వరల్డ్ 2025 పోటీలో పాల్గొంటున్న అందగత్తెల ఈ నెల 14న వరంగల్ హనమకొండ నగరాల్లో పర్యటన జరుగుతొందని ఇందుకోసం నగరాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం అత్యంత ప్రధానమని, ముఖ్యంగా సెంట్రల్ మీడియన్ లు ప్రధాన కూడళ్ల ను శుభ్రం గా ఉండేలా చూడడం తో పాటు నగరమంతటా సుందరీకరణ పనులపై దృష్టి సారించాలని వరంగల్ ను గ్లోబల్ స్థాయిలో పరిశుభ్రమైన, పచ్చదనంతో



పరిడవిల్లేలా సుందరీమణుల కు స్వాగతం పలికేలా తీర్చిదిద్దాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఎం.హెచ్.ఓ డా. రాజేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంబర్ పెట్ డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్ పేట, మే 12 (సమయం న్యూస్) : అంబర్ పేట డివిజన్ న్యూ పటేల్ నగర్ లో స్థానిక బస్తీ ప్రజల తో కలిసి పర్యటించిన కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్.న్యూ పటేల్ నగర్ లో పర్యటించి స్థానికంగా డ్రైనేజ్ సమస్య ఉండటం తో సంబంధిత అధికారుల ను పిలిపించి నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కోసం కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలియజేశారు. కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో మాట్లాడుతూ వీలైనంత త్వరగా నూతన డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేయిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, ధరమ్, తదితరులు న్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

జిన్నారం, మే 12, సమయం న్యూస్ : జిన్నారం మండలం ఊట్ల గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేశారు తదనంతరం పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఆలయంలో అయ్యప్ప నామ శరణు ఘోష భజన కార్యక్రమాలకు ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది .ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీక రించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

- **అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

జనగాం మే 12 (సమయం న్యూస్) : మున్సిపల్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతం గా పూర్తి కావాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను, సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర లో నిర్మాణంలో ఉన్న లేబర్ ఆఫీస్, చీటకోడూరులో జరుగుతున్న ఇంట్రా పైప్లైన్ పనులను సోమవారం అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ అభివృద్ధి పను లన్నీ నిర్దేశిత గడువు లోగ పూర్తి అవ్వాలని.. త్వరగా అందుబాటులో కి తీసుకరావాలని, పనులన్నీ నాణ్యత తో జరగాలని అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి, ఈ రాజ్ కుమార్, ఏ ఈ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న గ్రేటర్ వరంగల్ కు విదేశీ సుందరీమణుల రాక

- **వేయి స్తంబాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శించనున్న సుందరీమణులు**
- **వరంగల్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు**
- **వేయిస్తంభాల దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**
- **ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షో బోట్, వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సూచనలు చేసిన కలెక్టర్లు, పోలీస్ కమిషనర్**



హన్మకొండ: మే 12 ( సమయం న్యూస్) : హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన(బుధవారం) వరంగల్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. 14వ తేదీన హనుమకొండలోని హరిత కాకతీయ చేరుకుని అక్కడి నుండి వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ లోని ఖిలా వరంగల్ కోటను వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీస్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరిత కాకతీయ, వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్, పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుందరిమణులు సందర్శించే మూడు చోట్ల ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాలు, పోలీస్ బందోబస్తు, వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ వద్ద ఏర్పాటు చేయనున్న సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్ల గురించి కలెక్టర్లు, కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సంస్థ ప్రతినిధులు అధికారులతో చర్చించారు. మూడు చోట్ల పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, కమిషనర్ అధికారులకు సూచించారు. హైదరాబాదు నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 4:35 గంటల హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు చేరుకుంటారు. హోటల్ హరిత నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని అక్కడి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6:25 గంటలకు బయలుదేరి 6:40 వరంగల్ ఫోర్ట్ కు చేరుకొని అక్కడి విశిష్టతలను సందర్శించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అక్కడి కార్యక్రమాల అనంతరం 7:35 గంటలకు బయలుదేరి 7:55 గంటలకు హరిత కాకతీయ హోటల్ కు చేరుకుంటారని పేర్కొన్నారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరుతారని తెలిపారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పోలీస్ అధికారులు, సంభందిత జిల్లా అధికారులు, పర్యాటక, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## త్వరగా కాంటాలు వేయాలి..

- **టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలి..**
- **జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

సూర్యాపేట మే 12,(సమయం న్యూస్) : త్వరగా కాంటాలు వేసి కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు.సోమవారం వారం చివ్వేంల మండలంలోని కుడకుడ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 9725.06 క్వింటాల ధాన్యం కుడకుడ కొనుగోలు కేంద్రం నుండి తరలించడం జరిగిందని తెలిపారు. రైతులు తాలు లేకుండా తూర్పాల పోసి శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులనకు సూచించారు. ఆకస్మిక వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులకి ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి చిట్టెమ్మ,సభ్యురాలు గణిత రైతులు తదితరులు పాల్గొన్నారు

## జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ

సమయం న్యూస్, మే 13, విజయవాడ: విజయవాడ జనసేన రాష్ట్ర కార్యలయంలో నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమములో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక మంది ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే జయకృష్ణ సంబందిత శాఖల అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారానికి కృషిచేయాలని చెప్పారు.







## ఆర్మీ జవాన్ మురళి నాయక్ ఘన నివాళి

జిన్నారం,మే 12, సమయం న్యూస్ : జిన్నారం మండలం మాదారం గ్రామంలో అమరవీరుల స్తూపం వద్ద ఆర్మీ జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి సోమవారం ఘన నివాళి అర్పించడం జరిగింది. తెలంగాణ స్టూడెంట్ జేఏసీ నియోజక వర్గ అధ్యక్షుడు ఎన్ విజయ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ గౌడ్ మాట్లాడుతూ 14మంది ఉగ్రవాదులను హతమార్చి తిరుగు ప్రయాణంలో మురళి నాయక్ అమరుడు కావడం ఎంతో బాధాకరమనీ,వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కొట్టుకున్నారు. ఎంతోమంది సైనికులు రాత్రనకా, పగలనకా దేశ రక్షణ కోసం చేస్తున్న కృషికి మనమందరం అభినందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, దుర్గయ్య, గణేష్, టి రమణ సింగ్, రాజు గౌడ్ ,మల్లేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

## చదువే దేశ భవిష్యత్తు – ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

సాలూర మండలం, మే 12, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ పరిధిలోని సాలు రా మండలంలోని సాలూర, హున్సా గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, స్కూల్ యాజమాన్యానికి మాజీ మంత్రి, స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు:
- మైదాప్ అక్షయ్ - 553/600
- ప్రణీత - 537/600
- ఉమారాణి - 511/600
- పల్లవి (హున్సా) - 560/600
- శివాని, మనిషా
- దీప్తి (జ్యోతిబాపూలే గురుకులం) - 578/600





ఈ విద్యార్థులను, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను, మండల విద్యాశాఖ అధికారి సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుషని ప్రత్యేకంగా ఎమ్మెల్యే సన్మానించారు. “ఇంకా మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలి” అని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంకిరెడ్డి రాజారెడ్డి, పిసిసి డెలికేట్ గంగా శంకర్, సాలురా మండల విద్యాశాఖ అధికారి, సాలురా జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు మంజూష, బోధన్ ఏఎంసి ఇన్చార్జ్ చైర్మన్ చీల శంకర్, సాలురా పిఎసిఎస్ చైర్మన్ అల్లే జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు నాగేశ్వరరావు, నరేందర్ రెడ్డి, అంకు దాము, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు చిత్రపు అశోక్, అనిల్ కుమార్ తదితర ప్రముఖులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు అక్రమిస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్

నిర్మల్ మే 12(సమయం న్యూస్) : జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# కోహ్లీ రిటైర్మెంట్‌పై అనుష్క శర్మ ఎమోషనల్ పోస్టు




టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడాన్ని స్వాగతిస్తూ అతని సతీమణి అనుష్క శర్మ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్టు పెట్టింది. 'అందరూ రికార్డులు, మైలురాళ్ల గురించే మాట్లాడవచ్చు.. నాకు మాత్రం నువ్వు దాచుకున్న కన్నీళ్లు.. బయటకు తెలియకుండా నీతో నువ్వు చేసిన యుద్ధాలు గుర్తుండిపోతాయి. టెస్టు ఫార్మాట్‌పై నీవు చూపిన ప్రేమను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. ప్రతి టెస్టు సిరీస్ తర్వాత నువ్వు ఎంతో గొప్పగా తిరిగి వచ్చేవాడివి. నువ్వు ఎదిగిన విధానాన్ని పక్కన ఉండి చూడటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నా. ఏదో ఒక రోజు టెస్టుల నుంచి రిటైర్ అవుతావని తెలుసు. కానీ, నువ్వు ఎల్లప్పుడూ నీ మనసు చెప్పిన ప్రకారమే నిర్ణయం తీసుకుంటావు. ఆటలో ప్రతిదీ సాధించావు. గుడ్ బై చెప్పడానికి అర్హుడివని భావిస్తున్నా' అని అనుష్క శర్మ భావోద్వేగానికి గురైంది.

# మిచెల్ స్టార్క్ ఐపీఎల్‌కు తిరిగివచ్చేది అనుమానమే!



దిల్లీ క్యాపిటల్స్ పేసర్, ఆస్ట్రేలియన్ క్రికెటర్ మిచెల్ స్టార్క్ ఐపీఎల్ 2025లో తిరిగి ఆడేది అనుమానమే. భారత్, పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ కొన్ని రోజుల పాటు వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ టోర్నీకి సంబంధించిన మ్యాచ్‌లు తిరిగి మే 16నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఫైనల్ పోరు మే 25 బదులుగా మే 30న జరగనున్నట్లు సమాచారం. కానీ.. మిచెల్ స్టార్క్ ఇప్పటికే సిడ్నీ చేరుకున్నాడు. ఐపీఎల్‌లో తిరిగి ఆడే విషయంపై లోకల్ మీడియాతో మాట్లాడేందుకు అతడు నిరాకరించాడు. బహుశా స్టార్క్ తిరిగి ఐపీఎల్ 2025లో పాల్గొనలేకపోవచ్చని మిచెల్ మేనేజర్ తర్వాత మీడియాతో అన్నారు. అలాగే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్ కూడా రాకపోవచ్చని సమాచారం. జూన్ 11 నుంచి లార్డ్స్ మైదానంలో జరగనున్న ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ నేపథ్యంలో వారు ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. న్యూజిలాండ్ ఆటగాళ్లలో కూడా చాలామంది ఇప్పటికే స్వదేశం చేరుకున్నారు.

## సినిమా




# ఇండస్ట్రీలోకి మరో ఎన్టీఆర్

తెలుగు చిత్ర పరిశ్రమలోకి మరో ఎన్టీఆర్ రాబోతున్నాడు. నందమూరి హరికృష్ణ మనవడు, జానకిరామ్ కుమారుడు తారక రామారావును డైరెక్టర్‌వైవీఎస్ చౌదరి ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు. ఈ మూవీకి సంబంధించి ఇవాళ మార్నింగ్ హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు. ఏపీ సీఎం చంద్రబాబు భార్య భువనేశ్వరి క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన కూచిపూడి డ్యాన్సర్,తెలుగమ్మాయి వీణా రావు హీరోయిన్‌గా నటిస్తోంది. 'న్యూ టాలెంట్ రోర్స్' పతాకంపై వైవీఎస్‌సతీమణి గీత ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కీరవాణి మ్యూజిక్‌అందిస్తున్నాడు. ఈమూవీ 1980 నేపథ్యంలో రానున్నట్లు తెలుస్తోంది. ఇందులో హైందవ సంస్కృతి, తెలుగు భాష గొప్పతనం గురించి ప్రేక్షకులకు చెప్పనున్నట్లు వైవీఎస్ చౌదరి తెలిపాడు.

**ఆల్‌ది బెస్ట్: చంద్రబాబు**

ఎన్టీఆర్ మునిమనమడు తారకరామారావు తెరంగ్రేటంపై ఏపీ చంద్రబాబు నాయుడు స్పందించారు. తారక రామారావు ఇండస్ట్రీలోకి అడుగుపెడుతోన్న సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను' అంటూ ఆల్‌ది బెస్ట్‌చెప్పారు.



# భద్ర@ 20 ఇయర్స్



మాస్ మహారాజ రవితేజ నటించిన బ్లాక్ బస్టర్‌చిత్రాల్లో 'భద్ర' ఒకటి. ఈ మూవీ విడుదలై ఇవాళ్టికి 20 ఏండ్లు కంప్లీట్ అయ్యాయి. బోయపాటి శ్రీను ఈ సినిమాతో డైరెక్టర్‌గా పరిచయమవ్వగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు దీనిని నిర్మించాడు. ప్రకాష్ రాజ్, సునీల్, అర్జున్ బజ్వా వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషించారు. ఈ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో రవితేజ ఎనర్జిటిక్ యాక్టింగ్, మీరా జాస్మిన్ క్యూట్‌నెస్, డీఎస్పీ మ్యూజిక్ సినిమాను సూపర్ హిట్ గా నిలిపాయి. ముఖ్యంగా 'తిరుమల వాసా', 'ఓ మనసా' వంటి సాంగ్స్ ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ సినిమా 20 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'భద్ర' చిత్ర బృందం స్పెషల్‌పోస్టర్ రిలీజ్‌చేసింది. మరోవైపు మూవీ టీం, రవితేజకు కూడా అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సోషల్ మీడియాలో ఈ సినిమా గురించిన జ్ఞాపకాలు, విశేషాలు వైరల్ అవుతున్నాయి. కాగా ఈ మూవీ స్టోరీని ముందుగా ఎన్టీఆర్ కు చెప్పగా డేట్స్ కుదరక చేయలేదని సినీ వర్గాల్లో టాక్.

# నయన్ భర్త కొత్త చిత్రం..
## రిలీజ్ డేట్ ఎప్పుడంటే..?



నటి నయనతార భర్త విఘ్నేశ్ శివన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'ఎల్‌ఐకే' (లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ). ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి హీరోహీరోయిన్స్‌గా నటిస్తున్నారు. 2023లో పట్టాలెక్కిన ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తాజాగా చిత్రబృందం రిలీజ్ డేట్‌ను ప్రకటించింది. ఈ ఏడాది సెప్టెంబర్ 18న దీనిని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపింది. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు సమాచారం. అనిరుధ్ స్వరాలు అందిస్తున్నారు.

**వివాదాలు ఎదుర్కొని..!**

ఈ సినిమా విషయంలో విఘ్నేశ్ శివన్ పలు వివాదాలు ఎదుర్కొన్నారు. తొలుత ఈ చిత్రాన్ని నటుడు శివకార్తికేయన్‌తో లైకా ప్రొడక్షన్స్ పతాకంపై చేస్తున్నట్లు 2019లో వార్తలు వచ్చాయి. అనివార్య కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలోనే 2023లో ప్రదీప్ రంగనాథన్ హీరోగా విఘ్నేశ్ శివన్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. మొదట ఈ చిత్రానికి 'ఎల్‌ఐసీ' (లవ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్) అనే టైటిల్ పెట్టారు. దీంతో ఎల్‌ఐసీ సంస్థ చిత్రబృందానికి నోటీసులు జారీ చేసింది. తమ సంస్థకు ప్రజల్లో మంచి పేరు ఉందని.. సినిమా కోసం ఈ టైటిల్‌ను ఉపయోగిస్తే సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగే అవకాశం ఉందని పేర్కొంది. వారం రోజుల్లోగా పేరు మార్చకపోతే లీగల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈనేపథ్యంలోనే తమ సినిమా టైటిల్‌ను 'ఎల్‌ఐసీ' నుంచి 'ఎల్‌ఐకే'గా మార్చారు. ప్రస్తుతం ఇది సెవెన్ స్క్రీన్ స్టూడియో పతాకంపై నిర్మితమవుతోంది.



నేహా శెట్టి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌తో హృదయాలను కదిలించేలా చేస్తారు. మీ చిత్రాన్ని ఒక్కసారి చూస్తే ప్రతి ఒక్కరూ మీ మెరుపులో మునిగిపోతారు. మీ చిరునవ్వు, మీ కళ్ళు, మీ శైలి, అది ఎలా ప్రవహిస్తుంది

# విశాల్‌కి ఏమైంది?



ప్రముఖ కోలీవుడ్ హీరో విశాల్ మరోసారి అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. తమిళనాడు విల్లుపురంలో జరిగిన ఓ కార్యక్రమానికి విశాల్ ప్రత్యేక అతిథిగా వెళ్లాడు. ఈ క్రమంలో వేదికపై ఉండగా ఒక్కసారిగా ఆయన స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో అందరూ షాక్ అయ్యారు. అసలు విశాల్ కి ఏమైంది ? అంటూ అభిమానులు టెన్షన్ పడుతున్నారు. ఆయన హెల్త్‌పై తాజాగా పీఆర్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. 'విశాల్ నిన్న మధ్యాహ్నం ఆహారం తీసుకోకపోవడం వల్లే అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పూర్తి ఆరోగ్యంగానే ఉన్నారు. సమయానికి ఆహారం తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మొత్తానికి ఆయన హెల్త్ బాగానే ఉంది అని చెప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా.. గతంలోనూ విశాల్ అనారోగ్యానికి గురైన సంగతి తెలిసిందే.



ఊదా రంగు దుస్తుల్లో అందరి దృష్టిని ఆకర్షించిన కయాదు లోహార్

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.